# APTET - 2018

## (PAPER – 2) (Maths & Science)

## 15-6-2018 -S2

1. The aspect that shows the naturally occurring qualitative and quantitative changes in the hereditary characteristics of an individual is

   1. Growth
   2. Innate ability
   3. Learning
   4. Maturation

   వ్యక్తి అనువంశిక లక్షణాంశాలలో సహజంగా సంభవించే పరిమాణాత్మక, గుణాత్మక మార్పులను సూచించే అంశం

   1. పెరుగుదల
   2. అంతర్గత సామర్థ్యం
   3. అభ్యసనం
   4. పరిపక్వత

2. Main aspect of Chomsky's theory

1. Language development depends on intellectual development
2. Children have an innate universal grammar
3. Language development depends on the reinforcements received by the child
4. Children acquire language by observing parents and others

చామ్‌స్కీ సిద్ధాంతం యొక్క ముఖ్య అంశం

1. భాషా వికాసం మేథోవికాసంపై ఆధారపడి ఉంటుంది.
2. పిల్లలు అంతర్గత సార్వత్రిక వ్యాకరణాన్ని కలిగి ఉంటారు.
3. భాషా వికాసం పిల్లలు పొందే పునర్బలనాల మీద ఆధారపడి ఉంటుంది.
4. పిల్లలు తల్లిదండ్రులను, ఇతరులను పరిశీలించడం ద్వారా భాషను పొందుతారు.

3. Ravi is able to recite Mathematical tables and poems that he had learnt in his childhood without mistakes. His memory is

1. Immediate Memory
2. Long term Memory
3. Logical Memory
4. Active Memory

రవి తాను బాల్యంలో నేర్చుకున్న ఎక్కాలను, పద్యాలను ఇప్పటికి కూడా తప్పులులేకుండా చెప్పగలుగుతాడు. అతని యొక్క స్మృతి

1. తక్షణ స్మృతి
2. దీర్ఘకాలిక స్మృతి
3. తార్కిక స్మృతి
4. క్రియాత్మక స్మృతి

4. A child gets two Chocolates once in every week for his performance in the class. This type of reinforcement schedule is called as

   1. Fixed interval
   2. Fixed ratio
   3. Variable ratio
   4. Continuous

   ఒక పిల్లవాడు తరగతి గదిలో తాను చూపుతున్న ప్రదర్శనకు వారానికి ఒక సారి రెండు చాక్లెట్లు పొందటంలోని పునర్బలన నియమం.

   1. స్థిరకాల వ్యవధి పునర్బలనం
   2. స్థిర నిష్పత్తి పునర్బలనం
   3. చరశీల పునర్బలనం
   4. నిరంతర పునర్బలనం

5. Find out the wrong statement with regard to learning

   1. Learning leads to changes in behaviour
   2. Learning is purposeful and goal oriented
   3. Learning starts with birth and proceeds up to death
   4. Behavioural changes occur through learning are temporary

   అభ్యసనానికి సంబంధించి అసత్య ప్రవచనం

   1. అభ్యసనం ప్రవర్తనా మార్పులకు దారి తీస్తుంది.
   2. అభ్యసనం ఉద్దేశ్యపూర్వకమైనది మరియు లక్ష్య ఆధారితమైనది
   3. అభ్యసనం పుట్టుకతో ప్రారంభమై మరణించే వరకు కొనసాగుతుంది.
   4. అభ్యసనం ద్వారా వచ్చే ప్రవర్తనా మార్పులు తాత్కాలికమైనవి.

6. The aspiration to achieve greatness will make the person to achieve that greatness. This is called

1. Achievement Motivation
2. Intrinsic Motivation
3. Aspirational Motivation
4. Extrinsic Motivation

ఒక వ్యక్తిలో ఘనతను సాధించాలనే ఆకాంక్షే ఆ ఘనతను సాధించేలా చేయడాన్ని ఇలా అంటారు.

1. సాధనా ప్రేరణ
2. అంతర్గత ప్రేరణ
3. ఆకాంక్షా ప్రేరణ
4. బహిర్గత ప్రేరణ

7. When a previously learnt task affects the retention of the task being currently acquired is called as

1. Retro active inhibition
2. Pro active inhibition
3. Retroactive effect
4. Proactive effect

గత అభ్యసనం, ప్రస్తుత అభ్యసన విషయాల పునఃస్మరణకు ఆటంకం కలిగించడం అనేది.

1. తిరోగమన అవరోధం
2. పురోగమన అవరోధం
3. తిరోగమన ప్రభావం
4. పురోగమన ప్రభావం

8. The main aim of Evaluation according to NCF-2005

   1. To assess the teaching learning process.
   2. To measure the scholastic progress of the student.
   3. To measure the achievements of teacher and students in teaching learning process.
   4. To assess the processing of co-curricular activities in a school.

   NCF-2005 ప్రకారం మూల్యాంకనం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

   1. బోధనాభ్యసన ప్రక్రియ జరిగే విధానాన్ని అంచనావేయడం
   2. విద్యార్థి యొక్క విద్యా విషయక ప్రగతిని కొలవడం
   3. బోధనాభ్యసన ప్రక్రియలో ఉపాధ్యాయుడు, విద్యార్థి ఏమి సాధించారు అన్న విషయాన్ని కొలవడం
   4. పాఠశాలలో జరిగే సహపాఠ్య కార్యక్రమాల తీరును అంచనా వేయడం

9. Teacher acquainting the students who have passed 10th class regarding the availability of courses according to their interests and abilities – is known as

   1. Vocational Guidance
   2. Personal Guidance
   3. Educational Guidance
   4. Group Guidance

   ఉపాధ్యాయుడు 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు వారి అభిరుచులకు, సామర్థ్యాలకు అనుగుణంగా ఏఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయో తెలియజేయడం అనేది.

   1. ఔద్యోగిక మార్గదర్శకత్వం
   2. వ్యక్తిగత మార్గదర్శకత్వం
   3. విద్యాపరమైన మార్గదర్శకత్వం
   4. సమూహ మార్గదర్శకత్వం

10. Individual differences in intelligence are due to

1. Environmental factors only
2. Hereditary factors only
3. Hereditary and Economic factors
4. Hereditary and Environmental factors

ప్రజ్ఞలో వైయక్తిక భేదాలు ఏర్పడడానికి గల కారణం

1. పరిసర కారకాలు మాత్రమే
2. అనువంశిక కారకాలు మాత్రమే
3. అనువంశిక మరియు ఆర్థికపరమైన కారకాలు
4. అనువంశిక మరియు పరిసర కారకాలు

11. Psychological aspect that affects learning is

1. Level of aspiration
2. Gender difference
3. Maturation
4. Physical health

అభ్యసనాన్ని ప్రభావితం చేసే మానసిక అంశం

1. ఆకాంక్షాస్థాయి
2. లింగభేదం
3. పరిణతి
4. శారీరక ఆరోగ్యం

12. Find out the wrong pair from the following

1. Bruner – Theory of instruction
2. Vygotsky – Instrumental learning
3. Carl Rogers – Experiential learning
4. Maslow – Hierarchy of needs

క్రింది వానిలో సరికాని జతను గుర్తించండి.

1. బ్రూనర్ - బోధనా సిద్ధాంతం
2. వైగోట్‌స్కీ - పరికరాత్మక అభ్యసనం
3. కార్ల్‌రోజర్ - అనుభవపూర్వక అభ్యసనం
4. మాస్లో - అవసరాల అనుక్రమణిక

13. The leadership style of a teacher who motivates the children by giving importance to their ideas and feelings and allowing them to participate in the school programmes along with him is,

1. Permissive leadership
2. Authoritarian leadership
3. Participatory leadership
4. Laissezfaire leadership

పిల్లల ఆలోచనలకు, భావాలకు ప్రాధాన్యతనిస్తూ, వారిలో ప్రేరణ కలిగిస్తూ తనతో సమానంగా పాఠశాల కార్యక్రమాల్లో పాల్గొనేలా చేసే ఉపాధ్యాయుని నాయకత్వశైలి

1. అనుమతి పూర్వక నాయకత్వం
2. నిర్దేశిత నాయకత్వం
3. సహభాగి నాయకత్వం
4. జోక్యరహిత నాయకత్వం

14. A person after reaching college repeatedly thinks whether he has switched off the gas stove or not, whether he has locked the house or not. This disorder is

1. Psycho neurosis
2. Neurasthenia
3. Common anxiety
4. Obsessive compulsive neurosis

కళాశాలకు వచ్చిన తరువాత ఇంట్లో గ్యాస్ స్టౌవ్ సరిగా ఆర్పేశానా లేదా ఇంటికి తాళం సరిగా వేశానా లేదా అని పదే పదే ఆలోచనలు చేసే వ్యక్తి మానసిక రుగ్మత

1. మనోవిక్షిప్తులు
2. దౌర్బల్య ప్రతిచర్యలు
3. సామాన్య వ్యాకులత
4. అనియంత్రిత - నిర్బంధక నాడీ రుగ్మత

15. Suresh is unable to read and cannot understand what others read. His learning disability is

1. Dysgraphia
2. Dyslexia
3. Dyscalculia
4. Dysphasia

సురేష్ చదవమన్నపుడు సరిగా చదవలేడు. ఇతరులు చదివినది కూడా సరిగా అర్థం చేసుకోలేడు. ఇతనికి ఉన్న అభ్యసన వైకల్యం.

1. డిస్‌గ్రాఫియా
2. డిస్‌లెక్సియా
3. డిస్‌కాల్క్యులియా
4. డిస్‌ఫేసియా

16. One of the following is not related to psychomotor domain

1. Imitation
2. Naturalization
3. Evaluation
4. Manipulation

కింది వానిలో మానసిక చలనాత్మక రంగానికి సంబంధించనిది

1. అనుకరణం
2. స్వాభావీకరణం
3. మూల్యాంకనం
4. హస్తలాఘవం

17. Development is high in Infancy and low in Childhood and it becomes high again when the child reaches Adolescence. The developmental principle involved here is

1. Development is not uniform in all stages
2. There are individual differences in development
3. Development is continuous
4. Development is a process of interaction

వికాసం నవజాత దశలో వేగంగా, బాల్యదశలో తక్కువగా ఉండి తిరిగి కౌమారదశ చేరేనాటికి వేగవంతమవడంలోని వికాస సూత్రం

1. వికాసం అన్ని దశలలో ఒకే విధంగా సాగదు
2. వికాసంలో వైయక్తిక భేదాలుంటాయి
3. వికాసం అవిచ్ఛిన్నంగా సాగుతుంది
4. వికాసం ఒక పరస్పర చర్య

18. Cognitive development is also called as

1. Social development
2. Emotional development
3. Moral development
4. Mental development

సంజ్ఞానాత్మక వికాసాన్ని ఇలా కూడా అంటారు.

1. సాంఘిక వికాసం
2. ఉద్వేగ వికాసం
3. నైతిక వికాసం
4. మానసిక వికాసం

19. Minimum number of instructional hours specified for classes $6^{th}$ to $8^{th}$ in an academic year according to RTE Act - 2009

విద్యాహక్కు చట్టం - 2009 ప్రకారం 6 నుండి 8 తరగతులకు ఒక విద్యా సంవత్సరానికి నిర్దేశించబడిన కనీస బోధనా గంటలు

1. 1000
2. 800
3. 1200
4. 900

20. The learning in which, the teacher makes students learn by themselves by putting problems and questions before them to provoke thoughts and allow brainstorming is,

1. Problem solving learning
2. Social learning
3. Inquiry based learning
4. Instrumental learning

ఉపాధ్యాయుడు సమస్యలు, ప్రశ్నలను విద్యార్థుల ముందుంచి వారితో ఆలోచన రేకెత్తిస్తూ, మేథోమథనానికి తావిచ్చి స్వయంగా అభ్యసింప చేసే అభ్యసనం

1. సమస్యాసాధన అభ్యసనం
2. సాంఘిక అభ్యసనం
3. అన్వేషణాత్మక అభ్యసనం
4. పరికరాత్మక అభ్యసనం

21. The method in which information is obtained from the same person selected for study is,

1. Longitudinal method
2. Experimental method
3. Observation method
4. Introspection method

ఏ వ్యక్తిని అధ్యయనం చేయాలనుకుంటున్నామో ఆ వ్యక్తి నుంచే సమాచారం సేకరించే పద్ధతి

1. అనుదైర్ఘ్య పద్ధతి
2. ప్రయోగ పద్ధతి
3. పరిశీలనా పద్ధతి
4. అంతఃపరిశీలనా పద్ధతి

22. According to L. M. Terman intelligence is

1. Ability to change his behaviour towards the achievement of goal
2. Abstract thinking ability
3. Ability to adapt to physical and social environment
4. Person's innate ability to develop interpersonal relations

ఎల్. ఎమ్. టర్మన్ ప్రకారం ప్రజ్ఞ అంటే

1. లక్ష్య సాధనవైపు తన ప్రవర్తనను మార్చుకోగలిగే సామర్థ్యం
2. అమూర్త ఆలోచనా సామర్థ్యం
3. భౌతిక సామాజిక పరిసరాలకు అనుగుణ్యతను పొందే సామర్థ్యం
4. పరస్పర సంబంధాలను నెలకొల్పుకునే వ్యక్తి అంతర్గత శక్తి

23. Shyam doesn't like to participate in family gathering but at the same time he doesn't want to disappoint his mother. The conflict here is

1. Avoidance - Avoidance
2. Approach - Approach
3. Approach - Avoidance
4. Dual approach - Avoidance

శ్యామ్‌కు వారి కుటుంబ సమావేశంలో పాల్గొనడం ఇష్టం లేదు అలా అని వాళ్ళ అమ్మను నిరుత్సాహపరచడం కూడా ఇష్టం లేదు. ఇక్కడి సంఘర్షణ

1. పరిహార - పరిహార
2. ఉపగమ - ఉపగమ
3. ఉపగమ - పరిహార
4. ద్వి ఉపగమ - పరిహార

24. Physiological trait that affects person's personality

1. Skin colour
2. Health
3. Blood pressure
4. Hair colour

వ్యక్తి మూర్తిమత్వాన్ని ప్రభావితం చేసే శరీర నిర్మాణ లక్షణం

1. చర్మం రంగు
2. ఆరోగ్యం
3. రక్తపీడనం
4. జుట్టు రంగు

25. According to Kohlberg the reason for moral behaviour of the child during the stage of conventional morality

1. To avoid punishment from the parents
2. Gaining acceptance and getting rewards from others
3. Gaining acceptance and avoiding censure by others
4. By self accepted principles

కోల్‌బర్గ్ ప్రకారం సంప్రదాయ నైతిక స్థాయికి చెందిన పిల్లవాని నైతిక ప్రవర్తనకు కారణం.

1. తల్లిదండ్రుల నుండి శిక్షను తప్పించుకోవడం
2. ఇతరుల ఆమోదం మరియు బహుమతులను పొందడం
3. ఇతరుల ఆమోదం కోసం మరియు తిరస్కరణను తప్పించుకోవడం కోసం
4. స్వయం అంగీకార సూత్రాలు

26. The learners who learn lessons easily by acting and performing art are called

1. Bodily Kinaesthetic learners
2. Visual learners
3. Auditory learners
4. Oral learners

నటించడం, అభినయించడం ద్వారా పాఠ్యాంశాలను సులభంగా నేర్చుకునే అభ్యాసకులు

1. శారీరక స్పర్శాత్మక అభ్యాసకులు
2. దృశ్య అభ్యాసకులు
3. శ్రవణ అభ్యాసకులు
4. మౌఖిక అభ్యాసకులు

27. According to Piaget changes occur in Schemata due to

1. Assimilation and Accommodation
2. Accommodation and Equilibration
3. Adaptation and Equilibration
4. Adaptation and Organisation

పియాజె ప్రకారం స్కీమాటాలో మార్పులు రావడానికి కారణం

1. సాంశీకరణం మరియు అనుగుణ్యం
2. అనుగుణ్యం మరియు సమతుల్యత
3. అనుకూలత మరియు సమతుల్యత
4. అనుకూలత మరియు వ్యవస్థీకరణ

28. Latha's knowledge about music doesn't help her to drive a car, the transfer of learning here is

1. Positive transfer
2. Zero transfer
3. Bilateral transfer
4. Negative transfer

లత యొక్క సంగీత జ్ఞానం ఆమె కారు నడపడానికి ఉపయోగపడక పోవడంలోని అభ్యసన బదలాయింపు

1. అనుకూల బదలాయింపు
2. శూన్య బదలాయింపు
3. ద్విపార్శ్వ బదలాయింపు
4. ప్రతికూల బదలాయింపు

29. Physical factor that affects the development of a person is

1. Environment he grows
2. His relatives
3. Media
4. Religious rituals

వ్యక్తి వికాసం పై ప్రభావం చూపే భౌతిక కారకం

1. అతడు పెరిగే వాతావరణం
2. అతని బంధువులు
3. మీడియా
4. మతాచారాలు

30. The temporary support that parents provide to a child for a task until the child can do it on his own is termed as

1. Co-operative learning
2. Zone of proximal development
3. Collaborative learning
4. Scaffolding

పిల్లవాడు తనకు తానుగా పనిని చేయగలిగే వరకు తల్లిదండ్రులు తాత్కాలికంగా సహకారాన్ని అందజేయడం అనేది

1. సహకార అభ్యసనం
2. సామీప్య వికాస మండలం
3. భాగస్వామ్య అభ్యసనం
4. స్కఫోల్డింగ్ (సారువ)

31. మధురాంతకం రాజారాం గారి రచన

1. ఇక్కడ మేమంతా క్షామం
2. ఇక్కడ మేమంతా క్షేమం
3. కమ్మని తెమ్మెరలు వీస్తున్నాయి
4. రేపటి ప్రపంచంలో సమస్యలు

32. 'మేముసైతం' పాఠం యొక్క ప్రక్రియ

1. లేఖ
2. కరపత్రం
3. పోస్టర్
4. వ్యాసం

33. 'రెక్కలొచ్చిన పక్షులు' అనే జాతీయం ఉపయోగించే సందర్భం

1. పిల్లలకు ఉపాధి దొరికినప్పుడు
2. పిల్లలకు శారీరక బలం పెరిగినప్పుడు
3. పెద్దలకు ఆరోగ్యం చేకూరినప్పుడు
4. పెద్దలు విదేశాలకు వెళ్లినప్పుడు

34. ‘రాతిరి’ అనే పదానికి ప్రకృతి పదం

1. రేయి
2. రాత్రి
3. అర్థరాత్రి
4. రేలు

35. ‘ పిత్రార్జితం ’ సంధి విడదీస్తే

1. పిత్ర + అర్జితం
2. పిత్రః + ఆర్జితం
3. పితృ + ఆర్జితం
4. పిత్రా + ఆర్జితం

36. గంధం చెక్కను అరగదీయడానికి ఉపయోగించే రాయి

1. బండ
2. సాన
3. శానము
4. రాయి

37. ‘ప్రకటన’ పాఠం యొక్క ఇతివృత్తం

1. దేశభక్తి
2. నైతిక విలువలు
3. సామాజిక విలువలు
4. శాంతి

38. ఒక భాషలో కొన్ని పదాలు కలిపి ఒక విశేష అర్థాన్ని ఇచ్చే పద బంధాన్ని ఇలా అంటారు

1. జాతీయం
2. సామెత
3. రూపాంతరం
4. న్యాయం

39. 'ఉల్లము' అంటే అర్థం

1. మనసు
2. చురుకుదనం
3. సంతోషం
4. ఉత్సాహం

40. 'భాష' పదానికి నానార్థాలు

1. సరస్వతీదేవి, మాట
2. మాట, పలుకు
3. పలుకు, నుడి
4. నుడి, నుడికారము

41. షట్చక్రవర్తులలోని చక్రవర్తి

1. సగరుడు
2. రాముడు
3. భగీరథుడు
4. అశోకుడు

42. "నరకంలో హరిశ్చంద్రుడు'' నాటక రచయిత

1. గౌరన
2. సి. నారాయణ రెడ్డి
3. నార్ల వెంకటేశ్వరరావు
4. నార్ల చిరంజీవి

43. 'ఖగము' అనే పదానికి పర్యాయపదాలు

1. పక్షి, విమానం
2. సూర్యుడు, విమానం
3. సూర్యుడు, చంద్రుడు
4. పక్షి, విహగము

44. కడవతో వడివడిగా గడపదాటిందొక పడతి - దీనిలోని అలంకారం

1. వృత్త్యనుప్రాస
2. యమకం
3. ఉత్ప్రేక్ష
4. లాటానుప్రాస

45. 'మా తల్లి తండ్రి వచ్చాడు'
ఈ వాక్యంలో 'తల్లి తండ్రి' యొక్క సమాసం పేరు

1. బహువ్రీహి సమాసం
2. ద్విగు సమాసం
3. విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
4. షష్ఠీ తత్పురుష సమాసం

46. "వలదధిక దీర్ఘవైరవృత్తి" అన్నవారు

1. ఆవు
2. ధర్మరాజు
3. శ్రీకృష్ణుడు
4. మంధరుడు

47. జంఘాల శాస్త్రి పాత్రను అత్యద్భుతంగా మలచిన రచయిత

1. జంధ్యాల పాపయ్య శాస్త్రి
2. చిలకమర్తి లక్ష్మీనరసింహం
3. పానుగంటి లక్ష్మీనరసింహారావు
4. మునిమాణిక్యం నరసింహారావు

48. 'నాశనం లేనిది' అనే వ్యుత్పత్తి గల పదం

1. విద్య
2. ధర్మం
3. అక్షరం
4. న్యాయం

49. 'ఉట్టికెగర లేనమ్మ స్వర్గానికెగిరినట్లు' జాతీయానికి అర్థం

1. ఏ పనీ చేయలేకపోవడం
2. చిన్న పనినే చేయలేని వారు పెద్ద పనికి ప్రయత్నించడం
3. స్వర్గానికి వెళ్లాలనే కోరిక
4. ఉట్టి కొట్టడానికి ఎగరడం

50. ఇ, ఉ, ఋ అను అక్షరాలకి అసవర్ణములైన అచ్చులు పరమైతే ఈ అక్షరాలు ఆదేశంగా వస్తాయి.

1. ఏ, ఓ, అర్
2. య, వ, ర
3. జ, ఞ, ణ
4. ఖ, ఘ, ఛ

51. "మీరు విమర్శించవద్దు." - ఈ వాక్యం

1. సామర్థ్యార్థకం
2. ప్రార్థనార్థకం
3. నిషేధార్థకం
4. ఆశ్చర్యార్థకం

52. రావణాసురుని తండ్రి

1. పులస్త్యుడు
2. విశ్రవసుడు
3. బ్రహ్మ
4. పులస్త్య బ్రహ్మ

53. 'కవి సార్వభౌమ' బిరుదాంకితుడు

1. పోతన
2. తిక్కన
3. శ్రీనాథుడు
4. నన్నయ

54. 'అంగన' అనే పదానికి వ్యుత్పత్తి

1. ఆకర్షించే కనులుగలది
2. శ్రేష్ఠమైన అవయములు కలది
3. అందమైనది
4. సుకుమారమైనది

55. 'ఇంటి పైకప్పును తుఫాను ఎగరగొట్టినట్టుగా నా మొహాన్ని ఏదో బలంగా తాకింది'' - దీనిలో అలంకారం

1. రూపకం
2. అర్థాంతరన్యాసం
3. అతిశయోక్తి
4. ఉపమాలంకారం

56. చంపకమాలలో ఆరవ గణం తప్పని సరిగా

1. జ గణం
2. న గణం
3. భ గణం
4. ర గణం

57. కింది పేరా చదివి ప్రశ్నకు జవాబు గుర్తించండి.

ఉచ్చరించేటప్పుడు పెదవులు పరస్పరం చాలా దూరంగా ఉన్నప్పుడు పుట్టే అచ్చులు వివృతాచ్చులు. పెదవులు కొంచెం సన్నిహితంగా ఉన్నప్పుడు పుట్టే అచ్చులు అర్థ వివృతాచ్చులు. పెదవులు అర్థ వివృత స్థితికంటే మరింత దగ్గరగా ఉంటే పుట్టే అచ్చులు అర్థ సంవృతాచ్చులు, పెదవులు పూర్తిగా మూసుకొని ఉన్నప్పుడు పుట్టే అచ్చులు సంవృతాచ్చులు.

ఉచ్చరించుటలో ప్రధాన పాత్ర వహించేవి

1. పెదవులు
2. సంవృతాచ్చులు
3. వివృతాచ్చులు
4. అర్థసంవృతాచ్చులు

58. కింది పేరా చదివి ప్రశ్నకు జవాబు గుర్తించండి.

ఉచ్చరించేటప్పుడు పెదవులు పరస్పరం చాలా దూరంగా ఉన్నప్పుడు పుట్టే అచ్చులు వివృతాచ్చులు. పెదవులు కొంచెం సన్నిహితంగా ఉన్నప్పుడు పుట్టే అచ్చులు అర్థ వివృతాచ్చులు. పెదవులు అర్థ వివృత స్థితికంటే మరింత దగ్గరగా ఉంటే పుట్టే అచ్చులు అర్థ సంవృతాచ్చులు, పెదవులు పూర్తిగా మూసుకొని ఉన్నప్పుడు పుట్టే అచ్చులు సంవృతాచ్చులు.

అర్థవివృతాచ్చులు పుట్టే సందర్భం

1. పెదవులను కదలించడం
2. పెదవులు కలవకపోవడం
3. పెదవులు కొద్దిగా సన్నిహితమవడం
4. పెదవులు మూసుకోవడం

59. కింది పద్యం చదివి ప్రశ్నకు జవాబు గుర్తించండి.

తగునిది తగదని యెదలో
వగవక సాధులకు బేదవారల కెగ్గుల్
మొగి జేయు దుర్వినీతుల
కగు ననిమిత్తా గమంబులైన భయంబులే

పై పద్యం ద్వారా హెచ్చరించినది

1. సాధులను
2. దుర్వినీతులను
3. పేదవారలను
4. భయస్తులను

60. కింది పద్యం చదివి ప్రశ్నకు జవాబు గుర్తించండి.

తగునిది తగదని యెదలో
వగవక సాధులకు బేదవారల కెగ్గుల్
మొగి జేయు దుర్వినీతుల
కగు ననిమిత్తా గమంబులైన భయంబుల

'అనిమిత్తం' అంటే

1. అకారణం
2. కారణం
3. పని
4. కాలం

61. She became ‘flabby’ due to lack of physical activity.

‘Flabby’ in the above sentence means;

1. lacking vitality
2. sad or gloomy
3. depressed
4. persuasive and convincing

62. He became the pioneer of India’s software industry.

The word, ‘pioneer’ in the above sentence means;

1. a person who is the first to develop a particular area of knowledge.
2. a person who lost his life for knowledge.
3. a person who got a job in software industry.
4. a person who bought software from a company.

63. Choose the word that does not have a suffix.

1. conduct
2. official
3. proposal
4. identification

64. Choose the word with correct spelling.

1. Vorocious
2. Varocious
3. Voracious
4. Varacious

65. Words having the same spelling but different meaning are called;

1. homophones
2. homonyms
3. hypernyms
4. hyponyms

66. Light changes its nature when passed through a <u>transparent</u> medium.

Choose the antonym of the word ‘transparent’.

1. positive
2. bright
3. opaque
4. unnatural

67. Choose the phrasal verb that means ‘ manage to understand.’

1. Bring down
2. Make out
3. Bring out
4. Broke down

68. “The Hindu” can be obtained in many big cities in India.

The purpose of using ‘can’ in this sentence is to express;

1. position
2. ability
3. permission
4. possibility

69. Choose the correct sentence with respect to the use of articles.

1. Tables are made of wood.
2. The tables are the made of wood.
3. The tables are made of the wood.
4. Tables are made of the wood.

70. He deals …………… many business people.

Choose the correct preposition that fits the blank.

1. in
2. on
3. with
4. over

71. Napoleon, who won the French honour, died at St. Helena.
This sentence has;

1. a defining relative clause
2. a non defining relative clause
3. a noun clause
4. a conditional clause

72. Choose the informal expression among the following.

1. Tell me where the market is.
2. Please show me the market.
3. Will you please help me in finding the market?
4. Can you please help me in finding the market ?

73. He comes every Friday.
Choose the correct question tag for this sentence.

1. isn’t he ?
2. does he ?
3. doesn’t he ?
4. is he ?

74. Choose the sentence that ends with a full stop

1. I know who you are
2. How good you are
3. Who are you
4. How are you

75. "Shyam has eaten my chocolate," says Arun.
Choose the reported speech of the sentence above.

1. Shyam says that Arun has eaten my chocolate.
2. Shyam told Arun that he has eaten my chocolate.
3. Arun told Shyam that he has eaten my chocolate.
4. Arun says that Shyam has eaten his chocolate.

76. Plenty of water ……… available here round the year.
Choose the correct verb form to fill in the blank.

1. is
2. are
3. were
4. have

77. The child ……… by a dog last week.

Choose the correct tense form that fits the blank.

1. has chased
2. is chased
3. was chased
4. had chased

78. Choose the verb form from the following.

1. organise
2. tidy
3. six
4. corn

79. Choose the linker that can be used to indicate contrast.

1. Yet
2. Hence
3. All the same
4. Likewise

80. He was tired. He lay down on the sofa.

The two sentences can be combined as:

1. Neither he was tired nor he lay down on the sofa.
2. Being tired, he lay down on the sofa.
3. He lay down on the road so that he was tired.
4. Although he was tired, he lay down on the sofa.

81. Choose the grammatically correct sentence from the following.

1. Vikram prefers coffee for tea.
2. Vikram prefers coffee with tea.
3. Vikram prefers coffee to tea.
4. Vikram prefers coffee by tea.

82. Has a snake ever coiled itself round any part of your body

This sentence ends with;

1. a full stop
2. a question mark
3. a comma
4. an exclamatory mark

83. Choose the word that should begin with a capital letter.

1. american
2. poetry
3. news
4. week

84. He has taught us grammar.

The passive voice of this sentence is;

1. Grammar has taught us by him.
2. Grammar was taught to us by him.
3. Grammar has been taught to us by him.
4. We have taught grammar by him.

85. No other river in the world is ………….. the Nile.

Choose the expression that fits the blank.

1. the longest
2. longer than
3. long
4. so long as

86. You address the receiver of a personal letter as;

1. Hello Sir
2. Dear Mr.
3. My dear
4. Dear Sir

87. Choose the list of words in the correct alphabetical order.

1. do, does, did, done
2. do, did, done, does
3. did, do, does, done
4. did, does, done, do

88. Tourists from <u>various</u> parts of the state travel through Kurnool.

Choose the synonym of the word ‘various’.

1. some
2. all
3. many
4. any

89. Read the following passage and choose the correct answer to the question.

Shivaji once attacked the city of Surat, which was under the Mughals then. The Englishmen who lived in Surat ran away for safety. Though they escaped, their belongings were taken away by the soldiers of Shivaji to Raigarh, the capital of Shivaji's kingdom.

The Englishmen ran away because.

1. They wanted to save their belongings.
2. They wanted to attack Raigarh.
3. They wanted to save their lives.
4. They wanted to meet Shivaji.

90. Read the following passage and choose the correct answer to the question.

Shivaji once attacked the city of Surat, which was under the Mughals then. The Englishmen who lived in Surat ran away for safety. Though they escaped, their belongings were taken away by the soldiers of Shivaji to Raigarh, the capital of Shivaji's kingdom.

Choose the true statement from the following.

1. Shivaji belonged to Surat.
2. Shivaji attacked Raigarh.
3. The Englishmen attacked Shivaji.
4. Raigarh was the capital of Shivaji's kingdom.

91. The value of $\log_{125} 25$ is

$\log_{125} 25$ యొక్క విలువ

1. 5
2. 3
3. $\frac{3}{2}$
4. $\frac{2}{3}$

92. Sum of two rational numbers is $(-8)$. If one of the rational numbers is $\left(\frac{-17}{9}\right)$ then the other is

రెండు అకరణీయ సంఖ్యల మొత్తం $(-8)$. అందులో ఒకటి $\left(\frac{-17}{9}\right)$ అయిన రెండవది

1. $9\frac{8}{9}$
2. $6\frac{1}{9}$
3. $-9\frac{8}{9}$
4. $-6\frac{1}{9}$

93. If A, B are disjoint sets, n(A) = 5, n(B) = 3 then $n(A \cup B)$ is

A, B లు వియుక్త సమితులు, n(A) = 5, n(B) = 3 అయిన $n(A \cup B)$

1. 8
2. 5
3. 3
4. 0

94. Number of two digit numbers divisible by 8 is

'8' చే నిశ్శేషంగా భాగించబడే రెండంకెల సంఖ్యల సంఖ్య

1. 9
2. 10
3. 11
4. 12

95. If the two zeroes of $7x^2 - 15x - K$ are reciprocal to each other then the value of 'K' is

$7x^2 - 15x - K$ బహుపది యొక్క శూన్యాలు ఒకదానికొకటి వ్యుత్క్రమాలు అయిన 'K'విలువ

1. 7
2. –7
3. $\frac{15}{7}$
4. $\frac{1}{7}$

96. Cube root of 13824 is

13824 యొక్క ఘనమూలం

1. 44
2. 34
3. 28
4. 24

97. First and last terms of an Arithmetic Progression are 10 and 50. Sum of the terms of this Arithmetic Progression is 480 then the number of terms in this Arithmetic Progression is

అంకశ్రేఢిలో మొదటి మరియు చివరి పదములు వరుసగా 10 మరియు 50. ఆ శ్రేఢిలోని పదాల మొత్తం 480 అయిన ఆ శ్రేఢిలో పదాల సంఖ్య

1. 8
2. 10
3. 16
4. 20

98. If $x = \frac{\sqrt{5}-2}{\sqrt{5}+2}$ then the value of $x+\frac{1}{x}$ is

$x = \frac{\sqrt{5}-2}{\sqrt{5}+2}$ అయిన $x+\frac{1}{x}$ విలువ

1. 18
2. 14
3. $8\sqrt{5}$
4. $2\sqrt{5}$

99. A 5 mts. 60 cm. high vertical pole casts a shadow of 3 mts. 20 cm. long and at the same time the length of the shadow cast by another pole of 10 mts. 50 cm. high is (in mts.)

5 మీ. 60 సెం.మీ. ఎత్తుగల కర్ర యొక్క నీడ పొడవు
3 మీ. 20 సెం.మీ, అదే సమయాన మరొక 10 మీ. 50 సెం.మీ. గల పొడవాటి కర్రయొక్క నీడ పొడవు (మీటర్లలో)

1. 18.375
2. 8.64
3. 8.1
4. 6

100. A shop keeper buys 80 articles for Rs.2400 and sells them for a profit of 16% then the selling price of one article is (in Rs.)

ఒక దుకాణాదారుడు 80 వస్తువులను రూ॥ 2400 కొని, 16% లాభానికి అమ్మిన, ఒక్కొక్క వస్తువు అమ్మకపు వెల (రూ॥ లలో)

1. 30.60
2. 34.80
3. 35.40
4. 46.20

101. Five coins are tossed at a time and then the number of possible outcomes is

ఐదు నాణేలు ఒకేసారి ఎగురవేసినపుడు సాధ్యమయ్యే పర్యవసానాల సంఖ్య

1. 64
2. 32
3. 16
4. 8

102. If P(A) denotes the probability of an event A, then

'A' అనే ఘటన సంభావ్యతను P(A) గా సూచించిన

1. $P(A) < 0$
2. $P(A) > 1$
3. $0 \leq P(A) \leq 1$
4. $-1 \leq P(A) \leq 1$

103. The time in seconds taken by 150 athletes to run a 110 mts. running race are tabulated below :

150 మంది అథ్లెట్స్ 110 మీ. పరుగుపందెంనకు తీసుకున్న సమయాన్ని సెకనులలో క్రింది పట్టికలో పొందుపరచబడినవి.

| Class తరగతి | 13.8-14 | 14 -14.2 | 14.2-14.4 | 14.4-14.6 | 14.6-14.8 | 14.8-15 |
|---|---|---|---|---|---|---|
| Frequency పౌనఃపున్యం | 2 | 4 | 5 | 71 | 48 | 20 |

The number of athletes who completed the race in less than 14.6 seconds is

14.6 సెకన్ల కన్నా తక్కువ సమయంలో పరుగును పూర్తిచేసిన అథ్లెట్ల సంఖ్య

1. 11
2. 71
3. 82
4. 130

104. The range of the data 14, 6, 12, 17, 21, 10, 4, 3 is

14, 6, 12, 17, 21, 10, 4, 3 దత్తాంశ వ్యాప్తి

1. 11
2. 17
3. 18
4. 21

105. If $\sin\theta = \frac{20}{29}$ then the value of $\sec\theta + \tan\theta$ is

$\sin\theta = \frac{20}{29}$ అయిన $\sec\theta + \tan\theta$ విలువ

1. $\frac{21}{49}$
2. $\frac{49}{21}$
3. $\frac{41}{29}$
4. $\frac{29}{41}$

106. Two men are on either side of a temple of 30 mts. high observe its top at the angles of elevation as $30^o$ and $60^o$ respectively, then the distance between the two men is (in mts.)

30 మీటర్ల ఎత్తుగల గుడి పైభాగాన్ని దానికి ఇరువైపులా గల ఇద్దరు వ్యక్తులు $30^o$ మరియు $60^o$ ఊర్ధ్వకోణాలతో పరిశీలించిన ఆ ఇద్దరి వ్యక్తుల మధ్య దూరం (మీ॥లలో)

1. $20\sqrt{3}$
2. 40
3. $40\sqrt{3}$
4. $60\sqrt{3}$

107. The points D, E and F are the mid points of the sides of $\Delta ABC$. If the perimeter of $\Delta ABC$ is 16cm, then the perimeter of $\Delta DEF$ is (in cm)

D, E మరియు F బిందువులు $\Delta ABC$ భుజాల మధ్య బిందువులు. $\Delta ABC$ చుట్టుకొలత 16 సెం.మీ. అయిన $\Delta DEF$ చుట్టుకొలత (సెం.మీ.లలో)

1. 32
2. 8
3. 4
4. 2

108. ABCD is a cyclic quadrilateral. If $\angle A - \angle C = 20^{o}$ then $\angle C$ is

ABCD ఒక చక్రీయ చతుర్భుజం. $\angle A - \angle C = 20^{o}$ అయితే $\angle C$

1. $120^{o}$
2. $80^{o}$
3. $70^{o}$
4. $40^{o}$

109. The angle which makes a linear pair with an angle of $61^{o}$ is

$61^{o}$ కోణంతో రేఖీయద్వయం ఏర్పరచే కోణం

1. $29^{o}$
2. $61^{o}$
3. $119^{o}$
4. $122^{o}$

110. Two sides of a triangle are of lengths 5 cm. and 1.5 cm. then the length of the third side of the triangle cannot be

ఒక త్రిభుజంలో రెండు భుజాల కొలతలు 5 సెం.మీ. మరియు 1.5 సెం.మీ., అయిన త్రిభుజానికి మూడవ భుజంగా ఉండదగనిది

1. 3.4 cm
2. 3.6 cm
3. 3.8 cm
4. 4.1 cm

111. The points A(7, 3), B(6, 1), C(8, 2) and D(9, 4) are the vertices of a

1. Trapezium
2. Rhombus
3. Rectangle
4. Square

A(7, 3), B(6, 1), C(8, 2) మరియు D(9, 4) బిందువులు దీని శీర్షాలు

1. సమలంబ చతుర్భుజం
2. సమ చతుర్భుజం
3. దీర్ఘచతురస్రం
4. చతురస్రం

112. The point (4, −3) is in the quadrant

బిందువు (4, −3) ఉండే పాదం

1. I
2. II
3. III
4. IV

113. The difference of circumference and radius of a circle is 111 mts. then the diameter of a circle is (in mts.)

ఒక వృత్తపరిధి మరియు వ్యాసార్థానికి మధ్యగల భేదం 111 మీ. అయిన ఆ వృత్త వ్యాసం (మీ॥లలో)

1. 10.5
2. 21
3. 42
4. 84

114. The volume of the largest right circular cone that can be cut out from a cube of edge 4.2 cm. is ($cm^3$)

**4.2** సెం.మీ. భుజంగా కలిగిన ఘనం నుండి తీయగలిగిన అతిపెద్ద క్రమశంఖువు యొక్క ఘనపరిమాణం (సెం.మీ$^3$)

1. 9.7
2. 19.4
3. 58.2
4. 77.6

115. The author of the book “Data” is

1. Pythagoras
2. Euclid
3. Bhaskaracharya
4. Eudoxus

“డాటా” గ్రంథ రచయిత

1. పైథాగరస్
2. యూక్లిడ్
3. భాస్కరాచార్య
4. యూడోక్సస్

116. The highest objective in cognitive domain is

1. Evaluation
2. Characterisation
3. Synthesis
4. Naturalisation

జ్ఞానాత్మక రంగం నందలి అత్యున్నత లక్ష్యము

1. మూల్యాంకనము
2. శీలస్థాపన
3. సంశ్లేషణ
4. సహజీకరణం

117. “The project is a bit of real life that has been imparted into school” – defined by

1. Parker
2. Stevenson
3. Kilpatrick
4. Ballard

“ప్రాజెక్టు అంటే పాఠశాల లోనికి దిగుమతి చేయబడ్డ నిజజీవితంలో కొంతభాగం” అని నిర్వచించినవారు

1. పార్కర్
2. స్టీవెన్సన్
3. కిల్‌పాట్రిక్
4. బెల్లార్డ్

118. This provides the lowest amount of learning as per Edgar Dale’s Cone of Experience

1. Field Trips
2. Visual Symbols
3. Verbal Symbols
4. Direct Purposeful Experience

“ఎడ్గార్ డేల్ అనుభవాల శంఖువు” ప్రకారము అత్యల్ప అభ్యసనమును కలుగజేయునది

1. క్షేత్ర పర్యటనలు
2. దృశ్య సంకేతాలు
3. శాబ్ధిక సంకేతాలు
4. ప్రత్యక్ష ప్రాయోజిత అనుభవాలు

119. Following aspect is a constraint for enhancing Mathematical Talent

1. Good memory
2. Mathematical Aptitude
3. Unpleasant Home Environment
4. Teacher's encouragement

గణితంలో ప్రతిభను పెంపొందించుటకు ఆటంకపరిచే అంశము

1. మంచి జ్ఞాపకశక్తి
2. గణితంలో సహజ సామర్థ్యం
3. అననుకూల గృహవాతావరణం
4. ఉపాధ్యాయుని ప్రోత్సాహం

120. The Academic Standard to be tested through the following test item

"The monthly salary of Sudhakar is Rs.12,500/-. He spent Rs. 9,300/- for his household expenditure. Find the remaining amount."

1. Connection
2. Communication
3. Representation – Visualisation
4. Reasoning – Proof

"సుధాకర్ నెల జీతం రు.12,500/-. ఇంటి ఖర్చుల కోసం రు.9,300/- ఖర్చుచేశాడు. మిగిలిన మొత్తాన్ని కనుగొనండి." - దీని ద్వారా పరీక్షించదలచిన విద్యాప్రమాణము

1. అనుసంధానం
2. వ్యక్తపరుచుట
3. ప్రాతినిధ్య పరచుట - దృశ్యీకరణ
4. కారణాలు చెప్పుట - నిరూపణలు చేయుట

121. Area of irregular shaped objects like leaf can be measured with

1. Scale
2. Tape
3. Graph Paper
4. Measuring Cylinder

ఆకులాంటి అక్రమాకార వస్తువుల వైశాల్యం కనుగొనుటకు ఉపయోగపడునది

1. స్కేలు
2. టేపు
3. గ్రాఫ్ పేపర్
4. కొలజాడీ

122. The change that takes place in a dry cell of torch

1. Chemical energy is converted into electrical energy
2. Electrical energy is converted into chemical energy
3. Chemical energy is converted into mechanical energy
4. Mechanical energy is converted into chemical energy

టార్చిలైట్ లోని ఘటంలో జరుగు మార్పు

1. రసాయనశక్తి విద్యుత్‌శక్తిగా మారుతుంది
2. విద్యుత్‌శక్తి రసాయనశక్తిగా మారుతుంది
3. రసాయనశక్తి యాంత్రికశక్తిగా మారుతుంది
4. యాంత్రికశక్తి రసాయనశక్తిగా మారుతుంది

123. Pitch of the sound depends on

1. Frequency
2. Intensity
3. Amplitude
4. Density

ధ్వని కీచుదనం దీనిపై ఆధారపడి ఉంటుంది

1. పౌనఃపున్యం
2. తీవ్రత
3. కంపన పరిమితి
4. సాంద్రత

124. The law which states that "when mass is constant, acceleration of body increases with increase in resultant force"

1. Newton's first law of motion
2. Newton's second law of motion
3. Newton's third law of motion
4. Law of conservation of energy

" ద్రవ్యరాశి స్థిరంగా ఉన్నప్పుడు ఫలితబలం పెరుగుతూ ఉంటే త్వరణం కూడా పెరుగుతూ ఉంటుంది'' అని చెప్పే నియమం

1. న్యూటన్ మొదటి గమన నియమం
2. న్యూటన్ రెండవ గమన నియమం
3. న్యూటన్ మూడవ గమన నియమం
4. శక్తి నిత్యత్వ నియమం

125. Unit of work in M.K.S. system is

1. Erg
2. Joule
3. Newton
4. Dyne

M.K.S. పద్ధతిలో పనికి ప్రమాణం

1. ఎర్గ్
2. జౌల్
3. న్యూటన్
4. డైన్

126. The heat energy required to change 2 gms. of water to water vapour at constant temperature is (in calories)

ఉష్ణోగ్రతలో మార్పు లేకుండా **2** గ్రాముల నీటిని నీటి ఆవిరిగా మార్చుటకు కావలసిన ఉష్ణం (కెలోరీలలో)

1. 80
2. 540
3. 1080
4. 160

127. The acid present in cold drinks is

1. Acetic acid
2. Carbonic acid
3. Sulphuric acid
4. Citric acid

శీతలపానీయాలలో ఉండే ఆమ్లం

1. ఎసిటికామ్లం
2. కార్బోనికామ్లం
3. సల్ఫ్యూరికామ్లం
4. సిట్రికామ్లం

128. The metals that exist in their free state are

1. Copper and Iron
2. Silver and Aluminium
3. Gold and Iron
4. Silver and Gold

స్వేచ్ఛా స్థితిలో లభించే లోహాలు

1. రాగి మరియు ఇనుము
2. వెండి మరియు అల్యూమినియం
3. బంగారం మరియు ఇనుము
4. వెండి మరియు బంగారం

129. When surface area of a liquid increases, the rate of evaporation

1. Increases
2. Decreases
3. Doesn't change
4. Becomes half

ద్రావణపు ఉపరితలవైశాల్యం పెరిగితే భాష్పీభవన రేటు

1. పెరుగుతుంది
2. తగ్గుతుంది
3. మారదు
4. సగమవుతుంది

130. Identify the chemical change among the following

1. Evaporation of spirit
2. Rusting of Iron
3. Sublimation of iodine
4. Melting of wax

క్రింది వానిలో రసాయన మార్పును గుర్తించండి.

1. స్పిరిట్ భాష్పీభవనం చెందడం
2. ఇనుము త్రుప్పుపట్టడం
3. అయోడిన్ ఉత్పతనం చెందడం
4. మైనం కరగడం

131. The best fire extinguisher is

1. Water
2. Green leaves
3. Carbondioxide
4. Sand

మంటలనార్పడానికి ఉత్తమమైనది

1. నీరు
2. పచ్చిఆకులు
3. కార్బన్‌డయాక్సైడ్
4. ఇసుక

132. The fibre used in making swim suits and parachutes is

1. Cotton
2. Wool
3. Rayon
4. Nylon

ఈత దుస్తులు, పారాచూట్‌ల తయారీకి ఉపయోగించు దారం

1. నూలు
2. ఉన్ని
3. రేయాన్
4. నైలాన్

133. Fishes lay eggs in this part of the pond

1. Pond surface
2. Above the pond surface
3. Pond margin
4. Bottom of the pond

కొలనులోని ఈ ప్రాంతంలో చేపలు గుడ్లు పెడతాయి

1. కొలను ఉపరితలం
2. కొలను కంటే ఎత్తైన ప్రదేశం
3. కొలను అంచు
4. కొలను అడుగు భాగం

134. Total number of calf bones and bones of lower arm in a human are

మానవుని పిక్క ఎముకలు, ముంజేతి ఎముకల మొత్తం సంఖ్య

1. 4
2. 2
3. 6
4. 8

135. ‘Haustoria’ are

1. Special roots developed by parasitic plants
2. Modified leaves of insectivorous plants
3. A kind of sea weeds
4. Umbrella shaped plants

‘హాస్టోరియా’ అనునవి

1. పరాన్నజీవి మొక్కలలో ప్రత్యేకంగా అభివృద్ధి చెందిన వేర్లు
2. కీటకాహార మొక్కలలో రూపాంతరం చెందిన ఆకులు
3. ఒక రకమైన సముద్రపు కలుపు మొక్కలు
4. గొడుగు ఆకారపు మొక్కలు

136. Number of parts that the Stamen and the Pistil in Datura flower has

1. Stamen - 3, Pistil - 4
2. Stamen - 4, Pistil - 2
3. Stamen - 2, Pistil - 3
4. Stamen - 5, Pistil - 1

ఉమ్మెత్త పుష్పంలోని కేసరం, అండకోశాలలోని భాగాల సంఖ్య

1. కేసరం - 3, అండకోశం - 4
2. కేసరం - 4, అండకోశం - 2
3. కేసరం - 2, అండకోశం - 3
4. కేసరం - 5, అండకోశం - 1

137. Dr. Jonas Salk and Dr. Albert Sabin worked on this disease

1. Tuberculosis
2. Polio
3. Plague
4. Smallpox

డా. జొనాస్ సాక్ మరియు డా. ఆల్బర్ట్ సాబిన్‌లు ఈ వ్యాధిపై కృషిచేశారు

1. క్షయ
2. పోలియో
3. ప్లేగు
4. మశూచి

138. The excess of Carbon monoxide in the air leads

1. to formation of Carboxyhemoglobin in humans
2. to blacken lead paintings
3. to reduce transpiration in plants
4. to acid rain

గాలిలో అధికంగా కార్బన్‌మోనాక్సైడ్ చేరడం దీనికి దారితీస్తుంది.

1. మానవులలో కార్బాక్సీహీమోగ్లోబిన్ ఏర్పడును
2. సీసంతో తయారైన పెయింటింగ్‌లు నల్లబడును
3. మొక్కలలో భాష్పోత్సేకం తగ్గును
4. ఆమ్ల వర్షాలు కురుస్తాయి

139. The kingdom that was not proposed in Copeland's classification of life forms is

1. Monera
2. Plante
3. Fungi
4. Animalia

జీవుల వర్గీకరణలో కోప్‌లాండ్‌చేత ప్రతిపాదించబడని రాజ్యం

1. మొనిరా
2. ప్లాంటె
3. ఫంజి / ఫంగై
4. ఆనిమేలియా

140. Choose the correct pair

1. Skeletal muscle - Non striated muscles
2. Smooth muscles - Non striated muscles
3. Cardiac muscles - Voluntary muscles
4. Voluntary muscles - Non striated muscles

సరియైన జతను గుర్తించుము

1. అస్థికండర కణజాలం - అరేఖిత కండరాలు
2. నునుపు/మృదు కండరాలు - అరేఖిత కండరాలు
3. హృదయ కండరాలు - సంకల్పిత కండరాలు
4. సంకల్పిత కండరాలు - అరేఖిత కండరాలు

141. 'Ducklings will follow the first moving object they meet after hatching'. This type of behaviour is called

1. Instinct
2. Imprinting
3. Conditioning
4. Imitation

'బాతుపిల్లలు గుడ్ల నుండి బయటకు వచ్చిన వెంటనే ఏదైనా కదులుతున్నది కనిపిస్తే దాని వెనకే పోతాయి' ఈ లక్షణాన్ని ఇలా పిలుస్తారు.

1. సహజాత ప్రవృత్తి
2. అనుసరణ
3. నిబంధన
4. అనుకరణ

142. Heart receives blood from

1. Superior and inferior vena cavae and pulmonary vein
2. Aorta and pulmonary vein
3. Pulmonary vein and pulmonary artery
4. Pulmonary artery and aorta

గుండె వీని నుండి రక్తాన్ని స్వీకరిస్తుంది.

1. ఊర్ధ్వ మరియు అథోబృహత్సిరలు, పుపుస సిర
2. బృహద్ధమని, పుపుస సిర
3. పుపుస సిర మరియు పుపుస ధమని
4. పుపుస ధమని, బృహద్ధమని

143. The tissue of chorion and the adjacent part of the uterine tissue make up

1. Umbilical cord
2. Placenta
3. Allantois
4. Amnion

పరాయువు కణజాలాలు, దానికి ఆనుకొని ఉన్న గర్భాశయ కణజాలం కలిసి దీనిని ఏర్పాటు చేస్తాయి

1. నాభిరజ్జువు
2. జరాయువు
3. ఎల్లంటాయిస్
4. ఉల్బం

144. The hormone that suppress hunger when you feel your stomach is full is

1. Ghrelin
2. Leptin
3. Adrenalin
4. Somatotrophin

మనకు కడుపు నిండుగా ఉండినప్పుడు ఆకలిని అణచివేయు హార్మోను

1. గ్రీలిన్
2. లెప్టిన్
3. ఎడ్రినలిన్
4. సొమేటోట్రాఫిన్

145. Internationalization of and commitment to certain ideals and values takes place in the child in the following objective of Affective domain is

1. Receiving
2. Valuing
3. Responding
4. Organization

విద్యార్థిలో ఏర్పడిన ఆదర్శాలు, విలువలు అంతర్లీనత చెంది ఆయా ఆదర్శాలకు, విలువలకు కట్టుబడి ఉండటం అనునది భావావేశరంగపు క్రింది లక్ష్యంలో జరుగుతుంది.

1. గ్రహించుట
2. విలువకట్టుట
3. ప్రతిస్పందించుట
4. వ్యవస్థాపన

146. One of the following belongs to the 10 core elements of curriculum construction

1. Social discrimination
2. Nationalism
3. Removal of superstitions
4. Equality of sex

కింది వానిలో ఒకటి కరిక్యులం నిర్మాణంలోని 10 మౌలిక అంశాలకు సంబంధించినది

1. సాంఘిక వివక్షత
2. జాతీయ వాదం
3. మూఢ నమ్మకాల తొలగింపు
4. స్త్రీ, పురుష సమానత్వం

147. The best method to teach 'Periodic table of elements' is

1. Laboratory Method
2. Heuristic Method
3. Lecture Method
4. Project Method

'మూలకాల ఆవర్తన పట్టిక' బోధించుటకు అత్యుత్తమమైన పద్ధతి

1. ప్రయోగశాల పద్ధతి
2. అన్వేషణా పద్ధతి
3. ఉపన్యాస పద్ధతి
4. ప్రకల్పనా పద్ధతి

148. The common size of letters on the chart used by the teachers in the classroom should be (in cms)

1. 1 to 3
2. 2 to 4
3. 3 to 4
4. 5 to 10

ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించే చార్టులోని అక్షరాలు ఉండాల్సిన పరిమాణం సాధారణంగా (సెంటీమీటర్లలో)

1. 1 నుండి 3
2. 2 నుండి 4
3. 3 నుండి 4
4. 5 నుండి 10

149. Quotations are not required to purchase the materials that are to be entered in the following register

1. Consumable stock register
2. Temporary stock register
3. Non breakable stock register
4. Breakable stock register

క్రింది రిజిష్టరులో నమోదు చేసే వస్తువులు కొనడానికి కొటేషన్స్‌తో పనిలేదు

1. వాడే వస్తువుల స్టాక్ రిజిష్టరు
2. తాత్కాలిక సామాగ్రి స్టాక్ రిజిష్టరు
3. పగలని వస్తువుల స్టాక్ రిజిష్టరు
4. పగిలే వస్తువుల స్టాక్ రిజిష్టరు

150. Preparation of question paper with these type of questions is easy

1. Essay type of questions
2. Classification questions
3. Short answer questions
4. Multiple choice questions

ఈ రకమైన ప్రశ్నలతో కూడిన ప్రశ్నాపత్రం తయారుచేయటం సులభం

1. వ్యాసరూప ప్రశ్నలు
2. వర్గీకరణ ప్రశ్నలు
3. లఘు సమాధాన ప్రశ్నలు
4. బహుళైచ్ఛిక ప్రశ్నలు